GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 21-4-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్






# పాఠ్య పుస్తకాలు వస్తున్నాయి..

- జిల్లాకు కావాల్సినవి 3,86,406
- గోదాంకు చేరుకున్న 44,190 పుస్తకాలు
- బడులు తెరిచే నాటికి పూర్తిగా అందుబాటులోకి
- బరువు తగ్గించి ముద్రణ

పాఠశాలలు తెరిచే సమయానికి విద్యార్థుల చేతికి పాఠ్యపుస్తకాలు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తీసుకుంటున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా గత యేడాది కాంగ్రెస్ సర్కారు అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసింది. పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే వరకు కనీస మౌలిక వసతుల కల్పన ఏర్పాటులో భాగంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, విద్యుత్ వంటి మరమ్మతులు చేపట్టనున్నారు. విద్యార్థులకు అవసరమైన యూనిఫాంలు సకాలంలో అందించేందుకు ఇప్పటికే పిల్లల దుస్తుల కొలతలు తీసుకున్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, వర్క్ బుక్కులు పాఠశాలల ప్రారంభం నాటికి పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. జగిత్యాల జిల్లాకు ఎంత మేర అవసరమవుతాయో ఇప్పటికే విద్యా శాఖ అధికారులు రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదించారు. వాటిని దశల వారీగా రాష్ట్ర అధికారులు పంపించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి విడత పుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా యూడైస్ ఆధారంగా ఒక్కో విద్యార్థికి తరగతిని బట్టి 5 నుంచి 11 పుస్తకాలు అవసరమవుతాయి. 2023-24 యూడైస్ ప్రకారం జిల్లాలో 853 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 85,368 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ సుమారు 3,86,406 పాఠ్యపుస్తకాలు అవసరమవుతాయన్న అంచనాతో జిల్లా విద్యాశాఖాధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఇందులో ఒకటో తరగతి పుస్తకాలు 12,180, రెండో తరగతి 12,220, మూడో తరగతి 16,360, నాలుగో తరగతి 16,870, ఐదో తరగతి 28,180 పుస్తకాలు అవసరమున్నాయి. ఆరో తరగతి 46,460 పుస్తకాలు, ఏడో తరగతి 48,000, ఎనిమిదో తరగతి 58,570, తొమ్మిదో తరగతి 71,940, పదో తరగతి 75,880 పుస్తకాలు అవసరం అవుతాయని అంచనా వేశారు. ఇప్పటి వరకు జిల్లాకు 44,190 పాఠ్య పుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయి. ఇంకా 3,42,216 పుస్తకాలు రావాల్సి ఉన్నాయి.

# షేర్‌ఖాన్ పేరు చూసి నమ్మాడు..

## రుణం ఇచ్చినట్టు చూపించి డబ్బులు వసూలు చేశారు.
## రూ. 1.85 కోట్లు మోసం చేసిన సైబర్ చీటర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** షేర్‌మార్కెట్‌లో పేరున్న షేర్‌ఖాన్ పేరు వాడేస్తున్నారు.. రుణం ఇస్తామంటూ రుణం ఇచ్చినట్లు నటిస్తున్నారు.. తీరా ఆ రుణం తిరిగి చెల్లించిన త రువాతే నీ లాభాలు నీవు తీసుకోవాలంటూ షర తు విధిస్తూ సైబర్‌నేరగాళ్లు సరికొత్త రీతిలో సైబర్ దోపిడీకి పాల్పడుతున్నారు. షేర్‌ఖాన్ కంపెనీ మరో కంపెనీలో కలిసిపోయిందనే విషయం బాధితుడు తెలుసుకోలేకపోయాడు. కొత్తపేట్‌కు చెందిన ఒక ప్రైవేట్ ఉద్యోగి షేర్‌ఖాన్ కంపెనీ అనే భావనతో సైబర్‌నేరగాళ్ల చేతికి చిక్కి రూ. 1.85 కోట్లు పోగొట్టుకున్నాడు. ఇన్‌స్టాగ్రామ్ బ్రౌజ్ చేస్తుండగా ప్రైవేట్ ఉద్యోగికి షేర్‌ఖా న్ ఎడ్జ్ యాప్(ఎస్‌కేహెచ్ పీఆర్ఓ) పేరుతో ఉం ది. దీంతో ఆ లింక్‌ను క్లిక్ చేయడంతోనే వాట్సాప్ నంబర్‌కు లింక్ అయ్యింది. ఆ వాట్సాప్ గ్రూప్‌లో ఎస్‌కేహెచ్ పీఆర్ఓ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఐపీఓ అండ్ స్టాక్స్ ట్రక్లెయిమ్ చేసుకోవాలని, స్టాక్స్ విశ్లేషణ తదితర అంశాలు ఫ్రీగా అందిస్తామంటూ సూచనలు చేశారు. ఇంతలో చీఫ్ ట్రేడింగ్ అనాలసిస్ట్ మనోజ్ జోషిని మాట్లాడుతున్నానను .. నేను షేర్‌ఖాన్ ఎడ్జ్(ఎస్‌కేహెచ్ పీఆర్ఓ) యజమానిని అంటూ ఫోన్‌లో మాట్లాడాడు. స్టాక్ బ్రోకింగ్ కంపెనీ య జమానే తనతో మాట్లాడుతున్నాడనే భ్రమలో బాధితుడున్నాడు. ఆ తరువాత ఆ సంస్థ ఫైనాన్సియల్ అడ్వైజర్ ముక్త బల్వంత్ కాంబ్లి పేరుతో వాట్సాప్‌లో చాట్ చేస్తూ మీరు కొంత డబ్బు ఇన్వె స్ట్ చేయండి ఆ తర్వాత లాభాలు రాకపోతే మీ డబ్బు మీరు వాపస్ తీసుకోండి అంటూ సూచనలు చేయడంతో ఈ ఏడాది జనవరిలో రూ. 50 వేలు బాధితుడు పెట్టుబడి పెట్టాడు.

# పాత కక్షలతో యువకుడి హత్య

ఎల్బీనగర్, ఏప్రిల్ 20: పాత కక్షలతో ఓ యువకుడు హత్యకు గురైయ్యాడు. ఈ సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలి పిన కథనం ప్రకారం.. నాగోల్‌కు చెందిన పంగా మనోజ్( 24), తన స్నేహితుడు బందె ల వంశీ( 21) తో కలిసి శనివారం అర్ధ రాత్రి 1:50 గంటల సమయంలో నాగోల్ ఫ్లైఓవర్ యూటర్న్ వద్ద రోడ్డు పక్కన ఉన్న ఓ టిఫిన్ బండి వద్ద యాక్టివాపైన కూర్చొని టిఫిన్ చే స్తున్నారు.

దే సమయంలో మనోజ్ స్నేహి తుడు జయపురి కాలనీకి చెందిన సంజయ్ , మహేశ్ , మరో స్నేహితుడు ముగ్గురు కలిసి బైక్‌పై వచ్చి సంజీవ్ తన వెంట తెచ్చుకున్న కత్తి తో మనోజ్‌ను కడుపులో కత్తితో పొడవగా అక్కడికక్కడే మృతి చెందాడు. అడ్డుకోబోయిన స్నేహితుడు వంశీపై సంజయ్ కత్తితో దాడి చేయగా అతనికి గాయాలయ్యాయి. సమాచారం మేరకు కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహం వద్ద బోరున విలపించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మాని యా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



పురాతన ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, (క్రైమ్ మిర్రర్):** తిమ్మాజీపేట్ మండలం హేమ్లా నాయక్ తండా శివారులో గల పురాతన చోళుల కాలం నాటి ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని ఆదివారం తండా వాసులు,మండల నాయకులతో కలిసి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా తొందరలోనే ఆలయానికి నిధులు మంజూరు చేయించి ఆలయానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## జిల్లా కేంద్రంలో భారీ ఈదురు గాలుల,వర్షం



**నాగర్ కర్నూల్,(క్రైమ్ మిర్రర్):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో అకాల వర్షం కురిసింది.అకాల వర్షానికి మార్కెట్ యార్డ్ లో ఉన్న మొక్క జొన్న దాన్యం తడిసి పోవడంతో రైతులు కన్నీరు పెట్టుకున్నారు.

## నేడు బీటీ రోడ్లకు శంకుస్థాపన

**-చేయనున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం రోజు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మూడు ప్రదేశాల్లో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 8:00 గంటలకు కొల్లూరు ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుకు సమీపంలో, 8:15 గంటలకు వెలిమలలో, అనంతరం 8:30 గంటలకు పాటి సమీపంలోని నారాయణ కాలేజ్ వద్ద ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టిసారించిందని, ప్రజలకు నాణ్యమైన రోడ్డు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

# పాఠ్య పుస్తకాలు వస్తున్నాయి..

**జగిత్యాల, (క్రైమ్ మిర్రర్):** ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్కులు సైతం ప్రభుత్వం అందించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా పలు నోట్ బుక్కులు సైతం జిల్లాకు చేరుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 3,82,321 నోట్ బుక్కులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. ప్రాథమిక పాఠశాలల పిల్లలకు అవసరమైన వర్క్‌బుక్స్ సైతం పంపిణీ చేయనున్నారు. 6వ, 7వ తరగతుల విద్యార్థులకు ఆరు చొప్పున, 8వ తరగతి విద్యార్థులకు 8 నోటు బుక్కులు, 9వ, 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి 14 చొప్పున నోట్ బుక్కులు అందజేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, స్థానిక సంస్థల పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, టీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్, కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడానికి అవసరమైన కసరత్తులు జరుగుతున్నాయి. పాఠ్య పుస్తకాల బరువు మోత విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం పలు జాగ్రత్తలు తీసుకుంటోంది.

# ఘనంగా చంద్రబాబు 75 వ జన్మదినోత్సవ వేడుక




**కొడంగల్(క్రైమ్ మిర్రర్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినోత్సవ వేడుక కార్యక్రమాన్ని ఆదివారం కోడంగల్ పట్టణం లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తలారి శేఖర్, డీ.కే.రాములు సామల వెంకటప్రసాద్‌లు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం అభివృద్ధిపై అపార అవగాహన ఆంధ్ర రాష్టానికి పెట్టుబడులు తెచ్చే సమర్ధత ఉన్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని వారు కొనియాడారు తెలంగాణ రాష్ట్రంలో హైటెక్ సిటీ సైబరాబాద్ నగరం ఆయన ఘనతే అని వారు గుర్తు చేశారు రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కుమ్మరి అంజిలయ్య, ఆవుల అమృత రెడ్డి,బస్వరాజ్ ,మల్లేష్, సంపల్లి వెంకటయ్య మద్దూరు రవి ,నిడ్జింత సాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# లయన్ వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

**పటాన్ చెరు(క్రైమ్ మిర్రర్):** మార్షల్ ఆర్ట్స్ రంగంలో యువతకు ప్రోత్సాహాన్ని అందించే దిశగా, లయన్ వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు పటాన్ చెరు మండలం ఇంద్రేశం మాస్టర్ మైండ్ హై స్కూల్ మైదానంలో కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంద్రేశం మాజీ సర్పంచ్ నర్సింలు హాజరయ్యారు, మొత్తం 40 మంది విద్యార్థులకు బెల్ట్ మరియు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. క్రమశిక్షణ, నైపుణ్యం మరియు మానసిక స్థైర్యాన్ని పెంపొందించే మార్షల్ ఆర్ట్స్ లో విద్యార్థుల ప్రావీణ్యాన్ని పరీక్షించేందుకు నిర్వహించిన ఈ పరీక్షలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి. కార్యక్రమాన్ని లయన్ వారియర్స్ అకాడమీ జాయింట్ సెక్రటరీ బి. నరేష్ మాస్టర్ సమర్థవంతంగా సమన్వయం చేశారు అని అన్నారు ఈ సందర్భంగా అకాడమీ ఫౌండర్, డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జామినర్ కే. నరేష్ యాదవ్ మాస్టర్ మాట్లాడుతూ, “పిల్లలలో స్వీయరక్షణతోపాటు, ఆత్మవిశ్వాసం పెంచే మార్గంగా మార్షల్ ఆర్ట్స్



ఎంతో సహాయకారిగా ఉంటుంది ఇలాంటి కార్యక్రమాలు వారికి మంచి వేదికగా నిలుస్తాయి” అని పేర్కొన్నాన్నారు గ్రాండ్ మాస్టర్ ప్రసాద్ మాస్టర్ మాట్లాడుతూ, “నేటి యుగంలో మార్షల్ ఆర్ట్స్ నేర్పు ఒక అవసరంగా మారింది. యువతకు ఈ రంగంలో విశేష అవకాశాలున్నాయి” అని అన్నారు. కార్యక్రమంలో మాస్టర్స్ సిహెచ్. నరేష్, ఎం. వెంకటరమణ. నర్సింలు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లల ప్రతిభను అభినందించారు.

# చేవెళ్లలో ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

**చేవెళ్ల ఏప్రిల్ (క్రైమ్ మిర్రర్):** అగ్ని ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యత అని అగ్నిమాపక అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించామన్నారు. వివిధ ప్రాంతాలు బస్ స్టేషన్ రైల్వే స్టేషన్ నివాస ప్రాంతాలు పరిశ్రమలు సినిమా హాలు అత్యధిక రద్దీ ప్రదేశాలలో జరిగే అగ్ని ప్రమాదాలపై ప్రజలకు వివరిస్తూ వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అత్యవసర సమయాలలో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తతో వ్యవహరించి ప్రాణ ఆస్తి నష్టాలను కాపాడడంలో ప్రజల యొక్క భాగ్యస్వామ్యం అవసరమన్నారు. అగ్నిప్రమాదం ప్రాథమిక దశలో ఉన్నప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ కుమార్ (లీడర్ ఫైర్ మ్యాన్), సాయిలు (డ్రైవర్ కేడర్) యూసుఫ్ ఫైర్ మాన్ సురేందర్ (ఫైర్ మాన్) సిబ్బంది పాల్గొన్నారు.



# యువత బెట్టింగ్ కు దూరంగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 20(క్రైమ్ మిర్రర్):** ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ కు జరుగుతున్న సందర్భంగా స్మార్ట్ ఫోన్ లో ఆన్లైన్ గేమ్స్ కి యువత బెట్టింగ్ దూరంగా ఉండాలని మద్యం సేవించి మైకంలో ఛాలెంజ్ గా బెట్టింగ్ పెట్టి మీరు ఇబ్బందులకు గురి కావద్దని మీ కుటుంబాన్ని దూరం చేసుకోవద్దని మీ మీద ఎన్నో ఆశలతో మీ కుటుంబం ఆధారపడి ఉంటుంది కావున మీ జీవితాన్ని స్మైల్ చేసుకోకుండా మీ కుటుంబానికి భరోసాగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి యువతకు పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతున్నాను.

# మల్కాజ్గిరి తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** హైదరాబాద్ నగరానికి ఐటి రంగాన్ని తీసుకువచ్చి నగరంతోపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని మల్కాజ్గిరి నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణం గోపి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు సందర్భంగా మల్కాజిగిరి తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో సఫిల్ గూడ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి పేద ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని ఐటి రంగం ద్వారా మహానగరంగా తీర్చిదిద్ది ఎంతోమంది యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాడని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో అమరావతి నిర్మించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. చంద్రబాబును ఆదర్శంగా తీసుకొని నేటి తరం యువత రాజకీయాలలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వగ్గు చంద్రశేఖర్ రావు, పిట్ల రామకృష్ణ ముదిరాజ్, గొల్లగూడ శ్రీనివాస్, ఎస్ రమేష్, నరసమ్మ, సుమన్ బాబు, సుందర్, మధు, భాస్కర చారి, అచ్యుత చారి, ఈశ్వర్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, సుబ్బారావు, వీరేష్ పాల్గొన్నారు.



# ఘనంగా ఏపీ సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు...



**పరిగి రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రప్రభ):** పరిగి పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా పరిగిలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు టిటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి, పరిగి మండల మాజీ జడ్పీటీసీ చంద్రయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పై. చంద్రయ్య మాట్లాడుతూ.... 75 వ పుట్టినరోజు జరుపుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడుకు హృదపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయుడు తెలుగు రాష్ట్రాలకే కాదు దేశానికే గర్వకారణమన్నారు. చంద్రబాబు విజన్ ఎంతో గొప్పదని ముందు చూపుతో ఆలోచించే నాయకుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. హైదరాబాద్ అంటే ఒకప్పుడు చార్మినార్ అని చెప్పుకునేవారని నేడు మాత్రం హైటెక్ సిటీ కోసం మాట్లాడుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు విజన్ ఎంతో గొప్పదని అన్నారు., హైదరాబాద్ ఐటి సిటీగా ఎంతో ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగరెడ్డి జిల్లా మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్, పరిగి మండల నాయకులు చిన్నయ్య, నర్సిరెడ్డి, బాల్ రాజ్, సాయి రాకేష్, దోమ మండల నాయకులు మధుసూదన్ రెడ్డి, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సంఘం మహాసభ కరపత్రం ఆవిష్కరణ

### వైద్యుల మహాసభను విజయవంతం చేయాలని పిలుపు



**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో 8 వ వార్షికోత్సవ మహాసభ వాల్ పోస్టర్ పత్రికను గ్రామీణ వైద్యులు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22వ తారీఖున భువనగిరిలోనీ ఎం.ఎస్.ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కాటేపల్లి వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షులు ఎర్రోళ్ల లింగస్వామి, గౌరవా ఆధ్యక్షులు శికిలమెట్ల వెంకటేశం, జిల్లా ఈసీ నెంబర్ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బి. సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీను చారి, కోశాధికారి రాము, అజయ్ కుమార్,హరిప్రసాద్, కిరణ్ కుమార్, శివాజీ, సైదా, లింగస్వామి, కొత్త మహేష్,జె. లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు మృతి చెందిన వట్టి కోటి శేఖర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

### మాజీ ఎంపీపీ ఏడు దొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్,నాంపల్లి:** నాంపల్లి మండల పరిధి లోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన వట్టి కోటి శేఖర్ ప్రమాదవశాత్తు లారీని వెనకనుండి ఢీకొని గత కొద్ది రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడు దోడ్ల శ్వేత రవీందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరమర్శించి, 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే పల్లి మాజీ సర్పంచ్ శుభాకాంక్షలు నాగేష్ లీల ప్రియ, వట్టి కోటి సుధాకర్, మునుగోడు జాగృతి నాయకులు వట్టి కోటి నర్సింహా, స్థానిక బి ఆర్ ఎస్ గ్రామ శాక అధ్యక్షులు జెట్ట బోయిన శ్రీశైలం, వట్టి కోటి సత్తయ్య, పాండు, వెంకటయ్య, గొల్ల కొండ యాదయ్య, వట్టి కోటి నరేష్ టి పి గౌరారం తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సొంత ఊరికి సేవ చేయడం అభినందనీయం

### ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**గుండాల క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో నూతనంగా నిర్మించిన యశోద కన్వెన్షన్ నూ స్థానిక ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భువనగిరి పార్లమెంటరీ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సొంత ఊరికి సేవ చేయాలని ఉద్దేశంతోనే చామల సోమిరెడ్డి తన తల్లి పేరు మీదుగా యశోద కన్వెన్షన్ చేపట్టి అన్ని హంగులతో పేద ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు కన్వెన్షన్ తీర్చిదిద్దాడని ఇలాంటివి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ,మాజీ సర్పంచ్ తుమ్మ డెన్నిస్ రెడ్డి, కుమ్మరి కుంట్ల రాజరత్నం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు అర్ధరహితం

- సోనియా, రాహుల్,ప్రియాంక ముమ్మాటికీ నకిలీ గాంధీలే
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** సోనియా గాంధీ తెలంగాణా ఇచ్చిందని అలాంటి తెలంగాణా తల్లిని నకిలీ గాంధీ అంటావా అంటూ కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారిపైన పీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా అర్ద రహితంగాను ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.హిందూ సంప్రదాయం ప్రకారం ఎవరు ఎవరిని పెళ్లి చేసుకున్న భర్త కులమే వర్తిస్తుందని కాంగ్రెస్ నాయకులే చెప్పారని అలాంటప్పుడు ఇందిరాగాంధీ ముస్లిం మతానికి చెందిన ఫిరోజ్ ఖాన్ ను పెళ్లి చేసుకుంటే వారికి పుట్టిన పిల్లలు ఏ మతానికి ఏ కులానికి చెందినవారు అవుతారో ఫిరోజ్ ఖాన్ సంతానం అయిన రాజీవ్ క్రిస్టియన్ మతానికి చెందిన సోనియాను పెళ్లాడితే వారి సంతానం అయిన రాహుల్, ప్రియాంక ఏ కులానికి ఏ మతానికి చెందిన వారు అవుతారో రాజీవ్ సంతానం అయిన ప్రియాంక క్రిస్టియన్ మతానికి చెందిన రాబర్ట్ వాద్రాను పెళ్లాడితే ప్రియాంక ఏ కులానికి ఏ మతానికి చెందినవారో తెలియకుండా పిచ్చి కూతలు కూస్తున్న కాంగ్రెస్ నాయకులను ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేర్పించాలని అన్నారు. ముస్లింలకు క్రైస్తవులకు పుట్టిన సంతానం నకిలీ గాందీలు కాకుంటే ఇంకేమి అవుతారని ప్రశ్నించారు.తెలంగాణాలో కులగణన పూర్తయిందని దేశమంతా కులగణన చేయాలన్న కాంగ్రెస్ నాయకులు ముందుగా సోనియా, రాహుల్, ప్రియాంకలు ఏ కులానికి చెందినవారో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణా ఇచ్చింది సోనియా అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులకు జై భీమ్, జై సంవిధాన్ అని ఉచ్చరించే అర్హత లేదన్నారు. బాబా సాహెబ్ అంబెడ్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రధానమంత్రి, మంత్రుల హెూదాలో ఉన్నవారే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటిస్తారని అలాకాకుండా సోనియా ప్రధాని పదవిలో






లేకున్నా కనీసం కేంద్ర మంత్రి కూడా కాకుండా రాజ్యాంగంలోని ఏ పద్ధతి ప్రకారం తెలంగాణా రాష్ట్రము ఇచ్చిందో సమాధానం చెప్పాలని అన్నారు.సోనియా గాంధీ తెలంగాణా రాష్ట్రము ఇచ్చింది అని చెప్పడం బాబాసాహెబ్ అంబెద్కర్ గారిని అవమానించడమేనని అన్నారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం జరిగిందని అందులో సోనియా ప్రమేయం ఏమి లేదన్నారు. ఒకవేళ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు సోనియా సుముఖంగా ఉంటే 9 డిసెంబర్ 2009లో సోనియా జన్మదినం సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ఏర్పాటును ప్రకటించి ఎందుకు ఇవ్వలేదని తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ప్రకటనను 23 డిసెంబర్ 2009 రోజున వెనక్కి తీసుకోవడం వల్ల 1200 మంది విద్యార్థులు, నిరుద్యోగులు బలి అయ్యారని అలాంటప్పుడు సోనియా తెలంగాణా తల్లి ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇందిరా ప్రియదర్శిని నుండి మొదలుకొని నేటి రాహుల్ వరకు అందరు నకిలీ గాంధీలేనని చెట్టుపేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్నట్లు గాంధీ పేరు చెప్పుకొని నకిలీ గాంధీలు తయారు అయ్యారని పునరుద్ఘాటించారు.

# ఇసుక తరలింపు.. రెండు ట్రాక్టర్లు సీజ్

- ఇద్దరి పై కేసు నమోదు
- అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు
- వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుబడి చేసి స్టేషన్ కి తరలించి, ఇద్దరు పై కేసు నమోదు చేసినట్లు మండల ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.. మండలం పరిధిలోని రావులపెంట గ్రామ చివరలో మూసి వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు రెండు ట్రాక్టర్లను పట్టుబడి చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.. అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..



కేసులు నమోదైన వారి వివరాలు

1. రావులపెంట గ్రామానికి చెందిన భయ్యా అనిల్ తండ్రి జాచరయ్య, ట్రాక్టర్ నంబర్ (టీఎస్ - 05 - ఎఫ్డీ - 4379)
2. రావులపెంట గ్రామానికి చెందిన శీలం సైదులు తండ్రి నాగయ్య ట్రాక్టర్ నంబర్ (టీఎస్ - 05 - యుసి - 8562) ల పై

కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# వివేకానంద నగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

- పరిశీలిస్తున్న జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్) :** నిత్యం రద్దీగా ఉండే వివేకానంద నగర్ ప్రధాన రహదారిలో స్కూల్స్, కాలేజీలు ఉండడంతో వాహనాలు వేగంగా వస్తాయని స్పీడ్ బ్రేకర్లను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, రామకృష్ణ మిత్రమండలి ఆధ్వర్యంలో వివేకనంద మెయిన్ రోడ్ లో స్పీడ్ బ్రేకర్లు అదేవిధంగా రామకృష్ణ వీధులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు.




ముఖ్యంగా ప్రగతి మహిళా కళాశాల యజమాని రవీందర్రావు సహకారంతో, మా మిత్రులు జి ప్రసాద్ చంగల్ రెడ్డి శ్రీనివాసరావు, మహేష్ రెడ్డి, వెంకటేశ్వరరావు సహాయ సహకారాలతో కాలనీలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మిగిలి ఉన్న పనులను త్వరలో పూర్తి చేయిస్తామని, రేడియం పెయింటింగ్ సైన్ బోర్డు పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రజల సౌకర్యాయం కోసం మంచి పనులకు సహకరించిన ప్రతి ఒక్కరికి పురేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# బతుకమ్మ బండలో మంచినీరు రాక ప్రజలు ఇక్కట్లు

- పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
- ఖాళీ బిందెలతో మహిళల నిరసన



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ మహానగరంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవిలో ఎండలు ముదిరేకొద్ది నీటి ఎద్దడి మరింత తీవ్రమయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పట్టణంలో భుగర్భజలాలు అడుగంటాయి. దాదాపు 1000 అడుగుల నుంచి 1500 వందల అడుగుల లోతువరకు బోర్లు వేసినా, నీరు పడడంలేదు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని బతుకమ్మ బండ వీధులలో మంచినీరు రాక 15 రోజులు గడిచిపోతున్నాయి. మంచినీరు రాకపోవడంతో మహిళలు రోడ్లెక్కి ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. గుక్కెడు నీటి కోసం తీవ్ర ఇక్కట్లు పడుతున్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరిరావు దృష్టికి పలుమార్లు తీసుకెళ్లగా వారు స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడిన అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మంజీరా వాటర్ ఏఈ తో పలుమార్లు తమ సమస్యలు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని స్థానిక మహిళలు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. మంచినీటి సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# బిజెపి సీనియర్ నాయకులు కూతురు వివాహ వేడుకల్లో

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ మొగుదాల వెంకటేష్ గౌడ్- పద్మ దంపతుల కుమార్తె గీతశ్రీ ( ఝాన్సీ)- రవితేజ గౌడ్ వివాహ వేడుకలు జైహింద్ ఫంక్షన్ హాల్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మారగోని వెంకటేష్ గౌడ్, గునిగంటి రాజు గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, పెద్దగోని రవి గౌడ్, మారగోని శంకర్, పెద్దగోని గిరి గౌడ్, బద్దుల మల్లేష్ యాదవ్, మోగుదాల శ్రీనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణం, బోనాల పండుగ



**క్రైమ్ మిర్రర్ :కొందుర్గు:-** మల్లన్న స్వామి కళ్యానో త్సవం బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిపారుకొందుర్గు మండల కేంద్రంలో గ్రామస్తులు, భక్తులు స్వామి వారికీ బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు, పోతురాజు ఆటలతో అంగరంగ వైభవంగ జరిపారు, మల్లన్న స్వామి కళ్యాణం సందర్బంగా గ్రామంలోని గాడిబావి హనుమాండ్ల నుండి ప్రారంభం అయిన బోనాల ఊరేగింపు జరిపి మల్లన్న కు కళ్యానోత్సవం ఘనంగా జరిపారు. . ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా బీఆర్ఎస్ యువనేత మురళీకృష్ణ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మరియు తాండ్ర ప్రేమ్ కుమార్, దయ్యాల, శేఖర్, మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం, చెన్నయ్య,రమేష్, జగన్,సాయి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విజయోత్సవ సభను విజయవంతం చేద్దాం

- తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఈనెల 27న నిర్వహించబోయే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారవాణి గణేష్ పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం తరఫున, నాగర్ కర్నూల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో రైతులు, నిరుద్యోగులు, యువత, విద్యార్థులు భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు పెద్ద మొత్తంలో తరలి వెళ్లాలని కోరారు. తెలంగాణ భవిష్యత్తు నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అధ్యక్షతన పార్టీ ప్లీనరీ జరుగుతుందని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ సమీపంలో నివాసం ఉంటున్న వేణుగోపాలచారి మృతి చెందాడు. విషయం



తెలుకున్న జిల్లెల మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుని కుటుంబ సభ్యులకు రూ. 3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, గోపినాయక్, పులిజాల చంద్రకాంత్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఎల్ డి ప్రసాద్ సేవలు మరువలేనివి

- ఎస్ వీరయ్య సి.పి.ఎం కేంద్ర కమిటీ సభ్యులు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్) :** కామ్రేడ్ ఎల్ డి ప్రసాద్ సేవలు మరువలేనివి ఎస్ వీరయ్య సి.పి.ఎం కేంద్ర కమిటీ సభ్యులు అన్నారు. అనారోగ్య కారణంగా ఎల్ డి ప్రసాద్ శనివారం మరణించారు. పెన్షనర్ల సంఘం నాయకులు ఎల్.డి. ప్రసాద్ భౌతిక కాయం పై సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య సిపిఎం జండా కప్పి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ సభ్యులు, హైదర్ నగర్ శాఖ కార్యదర్శి శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ ఎల్.డీ. ప్రసాద్ అకాల మరణం పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. కామ్రేడ్ ఎల్ డి ప్రసాద్ హెచ్ఎంటి లో పనిచేస్తున్న సందర్భంగా కార్మికోద్యమంలో చురుకుగా పనిచేశారని, పదవి విరమణ అనంతరం పెన్షనర్ల సమస్యలపై అలుపెరగని పోరాటం చివరి క్షణం వరకు చేశారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కుల్ని పనంగాబెట్టి కార్పొరేట్ల సేవలో మునిగిందని ఇలాంటి తరుణంలో కార్మికుల హక్కుల కోసం, పెన్షనర్ల హక్కుల కోసం నిలబడడానికి ఎల్ డి ప్రసాద్ లాంటి వారి అవసరం మరింత పెరిగిందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా, లౌకికవాదం పై, ఫెడరలిజం పై చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలలో ఎల్ డి ప్రసాద్ చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ఎల్ డి ప్రసాద్ కోరుకున్న సమ సమాజ స్థాపనకు ఆయన స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ డిజి నరసింహారావు మాట్లాడుతూ చివరి వరకు తను నమ్మిన ఆశయాల సాధన కోసం పని చేశారని, అదే స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం నిలబడడమే వారికి నిజమైన నివాళి అని అన్నారు.

సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి సత్యం మాట్లాడుతూ కామ్రేడ్ ఎల్ డి ప్రసాద్ చివరి శ్వాస వరకు ప్రజా సేవకు అంకితమై పనిచేశారని కొనియాడారు. హెచ్ఎంటిలో కార్మిక ఉద్యమంలోనూ అనంతరం పెన్షనర్ల సమస్యలపై పోరాడాలని తెలిపారు. పెల్లి ప్రసాదు అంకితభావంతో విలువలతో పని చేశారని చివరికి తన మరణం అనంతరం అంత్యక్రియలు పార్టీ పద్ధతుల్లో జరపాలని కోరుకున్నారని వారి కోరిక మేరకు కుటుంబ సభ్యులు కూడా అంగీకరించటం అభినందనీయమని అన్నారు. ఎల్ డి ప్రసాద్ నేత్రదానం చేయడం ఆదర్శప్రాయం అన్నారు. ఎల్ డి ప్రసాద్ తన ఇంటిని పార్టీ, పెన్షనర్ల సంఘం కార్యకలాపాలకు కేంద్రంగా వినియోగించారని, ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. పెన్షనర్ల సంఘం అఖిలభారత కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పెన్షన్ల సంఘాన్ని స్థాపించడంలోనూ అభివృద్ధి పరచటంలోను పెల్లి ప్రసాదు కృషి మరువలేనిదని అన్నారు. సంఘాన్ని కార్యకలాపాల్లోనూ, ఆర్థికంగాను పటిష్టంగా నడిపారని తెలిపారు. పెన్షనర్ల సంఘానికి వారు లేని లోటు తీరలేనిదని తెలిపారు. కార్పొరేషన్ల ఉద్యమ నాయకుడు జనార్దన్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఆర్.వరప్రసాద్ సిపిఎం కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, బాచుపల్లి మండల కార్యదర్శి బి.వెంకటరామయ్య, పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నారాయణరెడ్డి, కృష్ణమూర్తి, పెన్షనర్ల సంఘం సంగారెడ్డి జిల్లా నాయకులు మాట్లాడుతూ నివాళు లర్పించారు.

# సెల్ ఫోన్ కి ఛార్జింగ్ పెడుతూ ఓ వ్యక్తి మృతి

- గంద్రవానిగూడెం లోని అనిల్ రెడ్డి ఇటుక బట్టీలో ఘటన
- మృతుని సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు
- మాడుగులపల్లి ఎస్ఐ ఎస్. కృష్ణయ్య



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** సెల్ ఫోన్ కి ఛార్జింగ్ పెడుతూ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మాడుగులపల్లి మండలం గంద్రవాణిగూడెం గ్రామం ఇటుక బట్టీలో శనివారం చోటు చేసుకుంది.. మండల ఎస్ఐ ఎస్.కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారంగా.. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం గంద్రవాణిగూడెం గ్రామ శివారులోనీ నాలుగు నెలల క్రితం ప్రారంభించిన అనిల్ రెడ్డి ఇటుక బట్టీలో కూలి పని చేస్తున్న చత్తీస్గడ్ రాష్ట్రం, గరియబండ్ జిల్లా, ముంగర్ గ్రామానికి చెందిన హేమసాగర్ పాటిల్ (21),తండ్రి కబిరామ్ పాటిల్ అనే వ్యక్తి ఇటుక బట్టి లోనే రూమ్ లో ఉంటూ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి సమయంలో తడి చేతులతో డబుల్ పిన్ హోల్డర్ కు తన సెల్ ఫోన్ కు చార్జింగ్ పెడుతుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి కింద పడిపోయి ఉన్నాడు, అది గమనించిన కుటుంబ సభ్యులు, ఇటుక బట్టీల యజమాని వెంటనే మిర్యాలగూడలోని ప్రభుత్వ దావఖానకు తరలించగా, డాక్టర్ అతనిని పరిశీలించి అప్పటికే మరణించినట్లు తెలిపాడని మృతుని సోదరి సునీత పాటిల్ భర్త లూచన్ పాటిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు..

# పొట్లచెరువు మయూరాగ్ జన్మదిన వేడుకల్లో

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన పోట్లచెరువు బాలయ్య- అండాలు దంపతుల కుమారుడు పోట్లచెరువు సురేష్- మౌనిక ల దంపతుల కుమారుడు మయూరాగ్ మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని మయూరాగ్ ని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో పొట్లచెరువు గిరిబాబు, ఉప్పల చంద్రయ్య, ఉప్పల రాజేష్, ఉప్పల అరుణ్, ఉప్పల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

# అమెరికా ఉపాధ్యక్షులు జేడి వాన్స్ గో బ్యాక్ -డివైఎఫ్ఐ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** డివైఎఫ్ఐ చిట్యాల మండల మహాసభ చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిధి గా హాజరైన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ స్వేచ్ఛ, వాణిజ్యం పేరుతో భారత దేశం వ్యవసాయం, పాడి పరిశ్రమ, చేపలు పట్టడం వంటి అంశాలపై అమెరికాతో అసమాన ఒప్పందాలు చేసుకోబోతున్నదని మహేష్ విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 21న అమెరికా ఉపాధ్యక్షులు జేడి వాన్స్ మన దేశానికి వస్తుందటంతో వాన్స్ గో బ్యాక్ భారత దేశం అమ్మకానికి లేదు అనే నినాదంతో నిరసనలు తెలుపుతున్నాము అన్నారు. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఎన్ డి ఏ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్య వాదం ముందు పూర్తిగా లొంగిపోయిందని విమర్శించారు. ఒకవైపు అమెరికా సుంకాల పెంపుతో ప్రపంచ వాణిజ్య యుద్ధం తీసుకొస్తుంది అన్నారు. అలాంటి అమెరికా తో ఎలాంటి ఒప్పందలు చేసుకోవద్దు అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్ వేసి వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ మహా సభలో డివైఎఫ్ఐ జిల్లా



సహాయ కార్యదర్శి జిట్టా రమేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్, మండల కార్యదర్శి వడ్డగోని మహేష్, పిట్టంపల్లి మాజీ ఉప సర్పంచ్ మెట్టు పరమేష్, అవిశెట్టి కిరణ్,దేశాబోయిన నర్సింహా, కూనూరు గణేష్,బాతరాజు గోపాల్, గోలి సాయి కిరణ్, అరూరి పవన్, మెట్టు వెంకన్న, బాతరాజు వంశీ, మెట్టు లింగస్వామి, బూడిద వెంకటేష్, జక్కల సతీష్, ఉపేందర్, రామలింగం, బూర్గు గోపి క్రిష్ణ, అవిశెట్టి మహేష్, మచ్చేందర్, శ్రేయన్స్, విగ్నేష్, పునీత్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

- **జోహార్ అంబేద్కర్.. అంటూ నినాదాలు**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలము ఇసుక బావిగూడెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆదివారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో దళిత నాయకులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు అంబేద్కర్ అమర్‌రహే., జోహార్ అంబేద్కర్.. అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, సామ వెంకన్న, మేడి మలకి, మేడి సుందర్, మేడ్ రవి, వల్లపుదాసు చంద్రశేఖర్, పోతురాజు శ్రీనివాస్,గోలిహారను ప్రభాకర్, ఎలిజల యాదయ్య, పోతురాజు



సురేష్, రాజేష్, చిన్న సురేష్, రాము, ప్రభాకర్, పుల్లెంల రవి, తదితరులు పాల్గొన్నారు..

# గోదావరి బ్రిడ్జి కింద గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**వాజేడు, ఏప్రిల్ 20, క్రైమ్ మిర్రర్ న్యూస్:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పూసూరు సమీపంలోగల గోదావరి బ్రిడ్జి క్రింద పిల్లర్ నెంబర్ 27 దగ్గర గోదావరి నదిలో గుర్తుతెలియని మహిళా మృతదేహం గుర్తుపట్టలేని స్థితిలో ఆదివారం లభ్యమయింది. వాజేడు పోలీస్ లు, వాజేడు తహసిల్దార్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం వాజేడు పోలీస్ లు, వాజేడు తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది, ఏటూరునాగారం పోలీస్, తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది మృతదేహాన్ని పరిశీలించి స్త్రీగా గుర్తించారు. మృతదేహం దగ్గర సున్నం, పోగాకు లభ్యమైనవని, మెడికల్ సిబ్బంది వచ్చి శవానికి పంచనామా నిర్వహించారని. అనంతరం దగ్గరలో బ్రిడ్జి సమీపంలోనే పూడ్చి పెట్టారని. ఈమె ఎవరు, పేరు ఏమిటి, ఎందుకు నదిలో పడ్డది, ఎవరైనా తీసుకోని వచ్చి పడవేశారా, ఏ ప్రాంతానికి చెందినది అనే



విషయాలు తెలియరాలేదని, కావున ఎవరైనా ఇట్టి మహిళా గురించి సమాచారం తెలిస్తే సమీపంలో వున్న వాజేడు పోలీస్ స్టేషన్ కి సమాచారం తెలుపాలని కోరారు.

# పర్వేదలో శ్రీ బ్రమరాంబిక మల్లికార్జున కళ్యాణ మహోత్సవాలు

- **పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్**
- **ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఆదివారం శంకర్ పల్లి మండలం పర్వేద గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య హాజరయ్యి. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతనా అలవర్చుకోవాలని ఆయన అన్నారు. పర్వేద మాజీ సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్వేద మాజి సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ మాజి ఎంపీటీసీ వెంకట్ రెడ్డి మాజి కో ఆప్షన్ సభ్యులు సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుభాన్ రెడ్డి కురుమ సంఘం సభ్యులు, హనుమాన్ జంక్షన్ యూత్ సభ్యులు సత్యనారాయణ గౌడ్, నర్సింలు గౌడ్, శ్రీకాంత్ గౌడ్,వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు



# మొక్కజొన్న రైతులను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదుకోవాలి



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ములుగు జిల్లాలోని వాజేడు,వెంకటాపురం మండలాలలో నకిలీ మొక్కజొన్న విత్తన సాగుతో నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ పరామర్శించి ఆదుకోవాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్ ఆదివారం ప్రకటనలో కోరారు. ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నట్టేట ముంచిన దళారులను కఠినంగా శిక్షించి తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా రాష్ట్ర కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. మొక్కజొన్న విత్తన ఉత్పత్తి ఆర్గనైజర్ల దందా పై ఆదివాసి రైతులు పోరాటం చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని అన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు రైతులను పరామర్శించిన రాష్ట్ర కమిషన్ పరామర్శకు రాదా అని ప్రశ్నించారు. వెంకటాపురం మండలంలో పంట నష్టంతో చనిపోయిన చందరావు,మధు కుటుంబాలను రాష్ట్ర కమిషన్ పరామర్శించి భరోసా కల్పించి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ద

# రైతు కుటుంబానికి అండగా నిలిచిన లక్ష్మణ్ బాబు

- **రూ,40,000 ఆర్థిక సాయం అందజేత.**

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ఇటీవల కురిసిన వడగళ్ల వానకు పంట నష్టం వాటిల్లి మండలంలోని మొట్లగూడెం గ్రామానికి చెందిన రైతు యాలం నరసింహారావు ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు రూ, 40,000 ఆర్థిక సాయం పంపించి కుటుంబానికి అండగా నిలిచారు. ఆదివారం బాధిత నివాసానికి బీఆర్ఎస్ నాయకులు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మణ్ బాబు పంపించిన నగదును మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, మల్లూర్ దేవస్థానం చైర్మన్ నూతిలకంటి ముకుందం,సొసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్,మండల సీనియర్ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, గాదె శ్రీనివాస్ చారి ,నర్సింహసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, పార్టీ నాయకులు కోరెం నర్సింహులు,ఆలే జనార్దన్,సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే అన్ని రంగాలు అభివృద్ధి సాధిస్తాయి : ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

- ఘనంగా ప్రాథమిక పాఠశాల మొదటి వార్షికోత్సవ వేడుకలు
- పాఠశాల అభివృద్ధికి చేయూతనిస్తా
- డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి
- 1 లక్ష 20 వెలతో ప్రొజెక్టర్, కంప్యూటర్లు, జిరాక్స్ మిషన్ అందజేత
- పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు
- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు







**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ఒక దేశంగానే ఒక ప్రాంతం గానీ అభివృద్ధి చెందిందని అనడానికి గుర్తు ప్రభుత్వ పాఠశాల అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు.మునుగోడు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మొదటి వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు..విద్యార్థుల నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి..పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకరి భిక్షం గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,మండల విద్యాధికారి తళ్ళమల్ల మల్లేశం, ఎస్సై ఇరుగు రవి కుమార్,మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు,మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. అభివృద్ధి చెందిన దేశాలలో పాఠశాల విద్య మొత్తం ప్రభుత్వ పాఠశాలలోనే అని, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందనీ గుర్తుకు తెచ్చారు . భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య పెంచడానికి కృషి చేయాలన్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో చదువుతోపాటు నైపుణ్యాలు,వ్యక్తిత్వ వికాసాని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉపాధ్యాయుల మీద ఉందన్నారు.. రాబోయే ఐదేళ్లలో మన విద్యారంగం అభివృద్ధి చెందుతుందని, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు..వచ్చే ప్రతి యొక్క నిధులను ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు.డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడం గర్వకారణం అని, సిఎస్ఆర్ 5 కోట్ల నిధులతో ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నూతన భవనం నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తామని మాటిచ్చారు.. మునుగోడు మాజీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు పాఠశాలలోని విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం ఒక లక్ష ఇరవై వేల రూపాయలతో ప్రొజెక్టర్, కంప్యూటర్లు,జిరాక్స్ మిషన్ పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కమిటీ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు జాన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి సునీల్,జాన్ పాషా,ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ బొడ్డు నాగరాజు గౌడ్, ఈధ శరత్ బాబు,పాఠశాల చైర్మన్ ఎండి సాహెద, మాజీ చైర్మన్ పందుల లింగస్వామి, గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.









# శంకర్ పల్లి మున్సిపల్ అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీలో జంట పాముల సంచారం

- భయాందోళనలో ప్రజలు...

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి మున్సిపల్ కేంద్రంలో గల అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీలో మూడు రోజులుగా, రెండు జంట పాములు ఒక పాడుబడ్డ ఇంటి బాత్రూంలో స్థావరం చేసుకొని ఉంటున్నాయి. ఈ యొక్క జంట పాములు మూడు రోజులుగా అక్కడే స్థావరం చేసుకొని ఉండగా చుట్టుపక్కల ఉన్నటువంటి ఇండ్లలో నివసించే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల ఉంటున్నటువంటి ఇంటి యజమానులు మాట్లాడుతూ వేసవి కాల సెలవులు ఉండటం వలన మా యొక్క పిల్లలు ఈ యొక్క ప్రాంతంలోనే ఆడుకుంటున్నారని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో భయంగా ఉందని వాళ్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యొక్క పాములు దాదాపుగా ఇంచు పావు లావు , ఏడు ఫీట్ల పొడవు, ఉన్నాయని వాళ్ళు తెలిపారు. అధికారులు స్పందించి తక్షణమే ఈ పాములను బెడద నివారించాలని వాళ్లు వేడుకున్నారు.



# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి





**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :** మిర్యాలగూడ మండలంలోని చిలాపురం గ్రామానికి చెందిన బొద్దుపల్లి లక్ష్మీనారాయణ (48) విద్యుత్ ఘాతానికి గురై దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో చోటు చేసుకుంది.లక్ష్మీనారాయణ అదే గ్రామానికి చెందిన గ్రామస్తులతో కలిసి ఆదివారం ఉదయం గ్రామ శివారులోని చెరువుకు చేపల వేటకు వెళ్లి, మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చాడు. అనంతరం మళ్లీ మధ్యాహ్నం 1.45 గంటల సమయంలో చేపలు తెచ్చుకోవడానికి చెరువు వద్దకు వెళ్తున్న సమయంలో, గ్రామ శివారులోని జానపాటి సైదులు వ్యవసాయ భూమిలో ఉన్న విద్యుత్ మోటార్ స్టాటర్‌కు అనుసంధానించిన తెరవైరు తగిలి అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ మేరకు మృతుని కుమారుడు బొద్దుపల్లి మధు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించిన తరువాత కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# అక్రమంగా తరలిస్తున్న బెల్లం, పటిక పట్టివేత

- 800 కిలోల బెల్లం, 1,400 కిలోల పటిక స్వాధీనం

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలో శనివారం రాత్రి నిబంధనలపై గస్తీ తిరుగుతున్న ఎక్సైజ్ అధికారులు భారీగా బెల్లం, పటికను స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఓ వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా, బెల్లం, పటిక తీసుకెళ్తున్నట్లు గుర్తించారు.అతను మిర్యాలగూడకు చెందిన బైసాని సత్యనారాయణగా గుర్తించామని ఎక్సైజ్ ఎస్ఐలు జే. రాఘవేంద్ర, ఎస్కే. పర్వీన్ తెలిపారు. సత్యనారాయణ గోదామును తనిఖీ చేసిన అధికారులు అక్కడ రెండు గన్ని సంచుల్లో దాచి ఉంచిన 800 కిలోల బెల్లం, 1,400 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడిలో ద్విచక్ర వాహనం సహా మొత్తం వస్తువులను కట్టుదిట్టంగా జప్తు చేసి, నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యాచరణలో ఎక్సైజ్ సిబ్బంది లతీఫ్, అనిల్ కుమార్, కరుణాకర్, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభువరం, సుభాష్, వాణి, రమణ తదితరులు పాల్గొన్నారు.



## పువ్వాడ నాగేశ్వరరావు ని పరామర్శించిన కల్వకుంట్ల కవిత



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** కల్వకుంట్ల కవిత ఖమ్మం పర్యటనలో భాగంగా సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు ఇంటివద్ద వారిని కలిసి ఆరోగ్య పరిస్థితితులను అడిగి తెలుసుకున్నారు వారి సతీమణి విజయలక్ష్మి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.వారితో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ చంద్రావతి బానోతు మదన్ లాల్ తదితరులు ఉన్నారు.

## వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రం లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా మాదిగట్ల బాలకృష్ణా రెడ్డి ఎన్నిక...



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి.** ఆదివారం రోజు జరిగి న కొత్తకోట లారీ అసోసియేషన్ లో జరిగిన సమావేశంలో ప్రెసిడెంట్ గా మదిగట్ల బాలకృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లారీ డ్రైవర్ల, క్లీనర్ల సమస్యల పరిష్కారం కోసం తమ పాలకవర్గం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు. కాగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు లారీ ఓనర్స్ సభ్యులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

## శంకర్ పల్లి మున్సిపల్ సింగాపురం క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మండల రజక సంఘం అధ్యక్షుడు చాకలి మల్లేష్.

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోగల సింగాపురం వార్డులో, సింగపురం కు సంబంధించిన సీనియర్స్ మరియు జూనియర్స్ టీంలు పోటీ పడగా విజేతగా సీనియర్ టీం నిలిచింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా విజేతలకు నిలిచినటువంటి, జట్టుకు మండల రజక సంఘం అధ్యక్షుడు చాకలి మల్లేష్ తన సొంత ఖర్చులతో బహుమతులు అందజేశారు. అదేవిధంగా టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జెర్సీలు అందజేశారు. ఈ సందర్భంగా చాకలి మల్లేష్ మాట్లాడుతూ, యువకులందరూ క్రీడలు ఆడి శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, క్రీడలు ఆడడం వలన ఇలాంటి వ్యాధులు కూడా గురికాకుండా ఉంటామని, అందుకు ప్రతి ఒక్క యువకుడు క్రీడలు ఆడాలని ఆయన తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో తున



సొంత డబ్బులతో బహుమతులు, జెర్సీలు, అందించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ సభ్యులు దశరథ్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్, సాయి కుమార్, మహేందర్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం లో ఘనంగాటీడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సందర్భంగా ఖమ్మం నగరంలోని పాండురంగాపురం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 2.3.4 డివిజన్లకు సంబంధించిన పాండురంగాపురం సెంటర్లో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు మాజీ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై తెలుగు జాతి ముద్దుబిడ్డ తెలుగు ప్రజల ఆశాజ్యోతి యావత్ భారతదేశానికి మార్గదర్శకులు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని మే 15 కల్లా అన్ని కమిటీలు పూర్తి చేస్తామని కూరపాటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు గుత్తా సీతయ్య అడహక్ కమిటీ కమిటీ సభ్యులు వడ్డెం విజయ్ శ్రీనివాస్ గౌడ్ గుండె పిన్ని నాగేశ్వరావు మేకల సత్యవతి సవులం లావణ్య నల్లమల శ్రీనివాస్ కృష్ణమాచారి కటిక నారాయణ



మునగపాటి సంపత్ తిగుళ్ల రమణ పలసం వెంకటేశ్వర్లు కోవెలమూడి జగదీష్ సీతారామయ్య టీవీ రాజు ముమ్మడి వెంకట నరసయ్య పుచ్చకాయల ఝాన్సీ నిర్మల రమాదేవి వాడపల్లి బిక్షపతి మీగడ రామారావు గుడి పూడి నాగేశ్వరావు మేడ శ్రీనివాస్ డివిఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం- 2004-2005



**శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల శంకర్పల్లి హనుమంత్ రెడ్డి ప్రిన్సిపాల్**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** 20సంవత్సరాల తర్వాత జీవితంలో స్థిరపడి ఒకే వేదికపై అందరూ చిన్ననాటి తరగతిగది చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం వివేకానంద ఉన్నత పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి చదివి తదనంతరం వారి వారి వృత్తి,ఉద్యోగాలలో స్థిరపడిపోయారు. అయితే వారంతా ప్రస్తుతం ఒకే వేదికపై చార్వి ఫోమ్ హౌస్, భానూరు. లో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని తమ చిన్ననాటి అనుభవాలను వేదికపై పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమంత్ రెడ్డి ప్రిన్సిపాల్ రాఘవేంద్ర రాజు, మునీర్ పాషా, హాజరయ్యారు. వారు మాట్లాడుతూ. పాఠశాలలోని తరగతి గదిలో జరిగిన సంఘటనలను పూర్వ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థుల సమక్షంలో వారి వారి అభిప్రాయాలను పంచుకొని ఆనందంగా గడిపారు. 20సంవత్సరాల అనంతరం ఇలా అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని వారి వారి అభిప్రాయాలలో వెలి బుచ్చారు. అప్పట్లో ఉపాధ్యాయులుగా పనిచేసిన కొందరు మాట్లాడుతూ20 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో